నేటి నుంచి క్రికెట్ మ్యాచ్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

సి కె నాయుడు ట్రోఫీలో భాగంగా ఈనెల 28 నుండి కడపలోని వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో ఆంధ్ర, చత్తీష్ఘడ్ మధ్య మ్యాచ్ ప్రారంభం కానుంది. నాలుగు రోజుల పాటు నిర్వహించే మ్యాచ్‌కు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూర్తిచేశారు. మైదానాన్ని క్యూరేటర్ బాలరాజు అందంగా సిద్ధం చేశారు. శనివారం నాటికి జిల్లాకు రెండు జట్లు చేరుకున్నాయి. వారికి వసతి ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ సిద్ధం చేసింది.

మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తా

బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

- పుంగనూరులో టిడిపి జెండా ఎగురవేస్తాం
- టమోటాకు గిట్టుబాటు ధర కల్పిస్తాం
- పీలేరు రా..కదలి రా సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

ప్రజలకు అభివాదం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నమయ్య జిల్లా పరిధిలోని పీలేరు, తంబళ్లపల్లి, మదనపల్లి పరిసర ప్రాంతాలను కలుపుతూ జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని తెలుగేదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని పీలేరులో రా..కదలి రా బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల యుద్ధంలో రాజంపేట పార్లమెంట్ పరిధిలోని టిడిపి అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఖరీదైన వనరులను అధికార వైసిపి ఎమ్మెల్యేలను ఇష్టానుసారంగా దోచుకున్నారని తెలిపారు. రాజంపేట, రైల్వేకోడూరు, పీలేరు నియోజకవర్గ కేంద్రాల పరిధిలోని బైరైటీస్ మొదలుకుని ఎర్రచందనం, ఇసుక, భూములను అప్పనంగా బొక్కేశారని విమర్శించారు. ఇదీ చాలక పోవడంతో పీలేరు మూలుగను సైతం పీల్చే శారని విమర్శించారు. కలికిరి, గుర్రకొండ ప్రాంతాల్లోని మైనింగ్‌ను ఇష్టానుసారంగా కబ్జా చేశారన్నారు. పాపాల పెద్దిరెడ్డి నీ అవినీతి బాగోతం గురించి తెలిసి పోయిందని తెలిపారు. కుప్పంలో పోటీ చేస్తాడని, ముందు పుంగనూరును కాపాడుకోవాలని, పుంగనూరులో టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు. ఏడాది కిందట వైనాట్ 175 అన్నారని, ఇప్పుడేమో 69 మంది ఎమ్మెల్యేలు ఓడిపోతారనే భయంతో వారి సీట్లను మారుస్తున్నారని ఎద్దేవా చేశారు. వైనాట్ పులివెందుల అని, పులివెందుల్లో టిడిపి గెలుపు తథ్యమన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని భూస్థాపితం చేస్తామని తెలిపారు. అన్నమయ్య డ్యామ్ తెగిపోయి మూడేళ్లవుతోందని, ఇప్పటి వరకు పునరుద్ధరణ పనులు చేపట్టకుండా ఏమి చేస్తున్నావని నిలదీశారు. పీలేరు, తంబళ్లపల్లి, మదనపల్లి ప్రాంతాల్లో టమోటాను పెద్ద ఎత్తున పండిస్తారని, కానీ స్థిరమైన ధరలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే టమోటా పంటకు గిట్టు బాటు ధర కల్పిస్తామన్నారు. కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయడం తోపాటు ఫుడ్‌ప్రాసెసింగ్ సంస్థలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిత్యావసరాల ధరలను దించే బాధ్యతల్ని తీసుకుంటామన్నారు. పీలేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే ఎంఐఐసి భూముల్లోకి పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. 2019 నుంచి పార్టీ తలపెట్టిన యువగళం, మినీ మహానాడు, సబ్‌జైలు సందర్శన వంటి కార్యక్రమాలను జయప్రదం చేయడంలో కార్యకర్తలు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులురెడ్డి, మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, పీలేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం, తంబళ్లపల్లె, రాజంపేట, రాయచోటి ఇన్‌ఛార్జులు శంకర్ యాదవ్, బత్యాల చెంగల్రాయులు, రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు గంటా నరహరి, చల్లామధు, పర్వీన్‌తాజ్, సూర్యప్రకాష్‌రెడ్డి, ఎద్దుల సుబ్బరాయుడు, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడును గజమాలతో సత్కరిస్తున్న స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించాలి : సిపిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రయివేట్ ఆసుపత్రుల్లో నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలని సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామమోహన్, జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని వివిధ ప్రయివేట్ ఆస్పత్రుల వద్ద ఆరోగ్యశ్రీ సేవలు నిలిపి వేస్తున్నట్టు ప్రదర్శించిన ఫ్లెక్సీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఆరోగ్యశ్రీ, ఇహెచ్ ఎస్ సేవలను జనవరి 25 నుంచి నిలిపివేస్తున్నట్టు ఆసుపత్రుల యాజమాన్యాలు పేర్కొన్నాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకపోవటం, గత జూన్ 23 నుంచి నిలిచిపోయిన బకాయిలు సుమారు రూ.1000 కోట్లకు చేరటం తదితర కారణాల వల్ల ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. దీనికి తోడు సుదీర్ఘకాలంగా ఆరోగ్యశ్రీ పథకం అమలులోని సమస్యలు పరిష్కారం కాకపోవటం, దశాబ్దకాలంగా వివిధ ప్రొసీజర్లు, సర్జరీల ప్యాకేజీలు పెంచకపోవటం వంటి కారణాల వల్ల ఆసుపత్రుల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకానికి ఆసుపత్రులు తమ సొంత నిధులను ఖర్చుచేయటం ఇక ఎంత మాత్రం సాధ్యం కాదని వారు తెలిపారన్నారు. అందువల్ల ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను తక్షణమే చెల్లించి, పేదలకు అందుబాటులో ఉండేలా ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. అటు ఆసుపత్రి యాజమాన్యాలు, ఇటు సామాన్య ప్రజలు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే ఆసుపత్రుల్లో బకాయి పడ్డ ఆరోగ్యశ్రీ బకాయిలన్నిటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తూ ప్రదర్శించిన బ్యానర్‌ను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

మోడీ, జగన్, బాబు 'సీమ' ద్రోహులు

రేపు కడపకు షర్మిల రాక

పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - కడప

ప్రధాని మోడీ, జగన్, చంద్రబాబు రాయలసీమకు తీరని ద్రోహం చేశారని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిసిసి అధ్యక్షులు వై.ఎస్. షర్మిల ఈనెల 29న జిల్లా పర్యటనకు వస్తున్నట్లు, ఆమె పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10:30 గంటలకు జయరాజు గార్డెన్స్‌లో కడప, అన్నమయ్య జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. సమీక్ష సమావేశానికి ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాయలసీమకు బిజెపి శని, వైసిపి, టిడిపిలు రాహు కేతువులుగా దాపురించాయని విమర్శించారు. వీరి పరిపాలనలో రాయలసీమకు నవ మోసాలు జరిగాయన్నారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన పై మూడు పార్టీలను ఓడించి కాంగ్రెస్ ను గెలిపిస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుంది అని తులసి రెడ్డి అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు సుజాత రెడ్డి, జాతీయ విద్యార్థి యూనియన్ ఉపాధ్యక్షులు ధ్రువ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్, ప్రొద్దుటూరు అసెంబ్లీ కో- ఆర్డినేటర్ సుబ్రహ్మణ్య శర్మ, డిసిసి ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, బి సి జిల్లా అధ్యక్షులు చిన్న కుళ్లాయప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జానకి రామ్, హరి ప్రసాద్, సంతోషమ్మ నాగరత్న పాల్గొన్నారు. **జిల్లా అధ్యక్షునిగా అరుణ్ కుమార్ నియామకం..** కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం కడప జిల్లా కమిటీని ఆ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య నియ మించారు. జిల్లా అధ్యక్షులుగా వి.అరుణ్ కుమార్, ఉపాధ్య క్షులు గా షేక్ కలందర్, డి గుర్రప్ప, ప్రధాన కార్యదర్శులుగా వీరకు మార్, వంకెల రాజా, యన్ యశ్వంత్, ఎస్ వర్ధన్, జి ప్రసన్న కుమార్, షేక్ మహమ్మద్ వల్లి, చంద్ర ఓబులేసు, షేక్ మౌలాలి, ఖాదర్ బాషా షేక్, కార్యదర్శులుగా వీరా, సన్నీ, నాసిర్ భాషా లను నియమించారు. వీరందరికీ తులసిరెడ్డి నియామక పత్రాలు అందజేశారు.

నియామక పత్రాన్ని అందజేస్తున్న తులసిరెడ్డి

అప్పులబాధ తాళలేక క్లాప్ డ్రైవర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

వేతనాలు అందక అవసరానికి చేసిన అప్పులు తీర్చలేక 21వ వార్డులో క్లాప్ డ్రైవర్ ఆంజనేయులు శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇరువురు చిన్నపిల్లలున్నారు. మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. క్లాప్ డ్రైవర్లకు 8నెలల నుండి వేతనాలు అందని విషయం తెలిసిందే. బకాయిపడ్డ వేతనాలు మంజూరు చేయాలని గతనెల క్లాప్ డ్రైవర్లు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు చేశారు. అయినా ప్రభుత్వం స్పందించలేదు. అంజ నేయులు బలవన్మరణంతోనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ కోరారు.

'సెయింట్ ఆంటోనీస్'ను సందర్శించిన విదేశీయులు

ప్రజాశక్తి-కలసపాడు

మండల కేంద్రంలోని సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలను శనివారం విదేశీయులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి మాట్లాడుతూ జిల్లాల మారుమూల మండలమైన కలసపాడులో ఎఫ్‌సిఎం ఫౌండేషన్ టామ్‌గీతా చేసిన కృషితో విద్యార్థులు ప్రస్తుతం ఇంగ్లీష్‌మీడియంలో చదువుకుని సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. పాఠశాలకు సాయం అందించిన విదేశీయులకు, ఎఫ్‌సిఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులైన టామ్ గీతా దంపతులకు, ఎఫ్‌సిఎన్ కోశాధికారైన శ్రీనివాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు భారతీయ సాంప్రదాయ పద్ధతిలో సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు.

నేడు నెలనెలా సీమ సాహిత్యం

కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 128వ సదస్సును ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ 128వ సదస్సులో 'రాయలసీమ శాసనాలు..సాహితీ విశేషాలు' అనే అంశంపై శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాచీన భారతదేశ చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాఖ విశ్రాంత ఆచార్యులు, ప్రస్తుతం టిటిడి శ్రీవేంకటేశ్వర సంగ్రహాలయం ప్రత్యేక విధుల అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ నాగోలు కృష్ణారెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు.

రైల్వే సిఐ రారాజుకు అభినందనలు

కడప : కడప నగరం రైల్వే ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తూ సిగా ఉద్యోగోన్నతి పొందిన రారాజును శనివారం కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, తన కుమారుడు పి.రవితేజ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించింది అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ కడపలో రైల్వే శాఖలో ఎస్‌ఐగా ఉన్నంత కాలం తన సిబ్బందితో కలిసి అప్రమత్తంగా ప్రజలకు మంచి సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఎ.అగస్టిన్, రాజు, సురేష్ పాల్గొన్నారు.

కడప మార్కెట్ యార్డ్ కార్యదర్శి బాలవెంకటరెడ్డి మృతి

ప్రజాశక్తి - కడప అర్బన్

వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డ్‌లో పని చేస్తున్న పాలకొలను బాల వెంకటరెడ్డి (60) శనివారం తెల్లవారు జామున స్వగృహంలో అకస్మికంగా మృతి చెందారు. సొంత ఊరు కలసపాడు మండలం, సిద్ధమూర్తిపల్లె గ్రామం. మృతదేహాన్ని ఎంఎల్‌సి డి.సి.గోవిందరెడ్డి, మేయర్ సురేష్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగయ్య యాదవ్, ప్రాంతీయ మార్కెటింగ్ సంచాలకులు సుధాకర్, పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'మేము సైతం సిద్ధం' పోస్టర్లు ఆవిష్కరణ

కడప : వైసిపి స్సి సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని మరియాపురం మైదానం ప్రాంగణంలో మేము సైతం సిద్ధం అన్న పోస్టర్లను ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్లు బండి నిత్యానంద రెడ్డి, ముంతాజ్ బేగం, కార్పొరేటర్లు బాలస్వామి రెడ్డి, షఫీ, త్యాగరాజు, చల్లా రాజశేఖర్, ప్రసాద్, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు టి పి వెంకటసుబ్బమ్మ, కో ఆప్షన్సభ్యులు మరియలు, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రికార్డు అసిస్టెంట్‌కు ప్రశంసా పత్రం

చెన్నూరు : మండలంలోని రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం. లీలావతి రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు. 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి. సిఇఒ ఎం సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. శనివారం రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమెకు అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు. ఉమామహేశ్వరి ఉపాధ్యాయులు. సిబ్బంది. విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

కడప : విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఈనెల 28న ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ విద్యుత్ బిల్లులు చెల్లించే సౌకర్యం కల్పించినట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు 28వ తేదీ యధాతథంగా పనిచేస్తాయని, జిల్లా ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

బద్వేల్‌లో టిడిపి జెండా ఎగురవేస్తాం

ప్రజాశక్తి-కలసపాడు

రాబోయే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేస్తామని పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్న పేర్కొన్నారు. శనివారం మండలంలోని శంకవరం, బలిజపల్లె గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి బడుగు బల హీన వర్గాలకు చెందిందన్నారు. సుమారు 20 ఏళ్ల నుంచి పార్టీలో ఉన్న కార్యకర్తలంతా నిరాశ చెందుతున్న సమయంలో రితిష్‌రెడ్డి పాదయాత్రతో ఉత్సాహం నెలకొందన్నారు. అందరూ ఈ సారీ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో మండల క్లస్టర్ ఇన్ ఛార్జి సాధనకారి రంతు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ సుబ్బారావు, అధ్యక్షుడు పి. వెంకట్రామిరెడ్డి, ఉప మండల అధ్యక్షులు, పట్టాభిరెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి, భద్రయ్య రామాంజనేయరెడ్డి, టిడిపి నాయకులు మస్తానయ్య, రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొజ్జ రోశన్న

ఎస్ఎస్ఎ పిఒకు సన్మానం

కడప సిటీ : సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డిని మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో సన్మానించారు. నిహార్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ 2022-2023 విద్యా సంవత్సరంలో దాదాపు 92 వేల మంది విద్యార్థులకు విద్య గురించి మోటివేషనల్ ప్రేరణాత్మకమైన క్లాసులు ద్వారా పలు సూచనలు సలహాలు అందజేస్తూ, అవగాహన కల్పించామని చెప్పారు. మౌలానా సొసైటీ అధ్యక్షుడు షబ్బీర్ మాట్లాడుతూ భారతదేశం 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల శుభ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న అంబవరం ప్రభాకర్ రెడ్డి ఈ విద్యా శాఖకు, జిల్లాకే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో సిఆర్ఐ సుబ్బారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సిఆర్ఐ సునీల్ జయంత్, నిహార్ స్కిల్ సెంటర్ రీజినల్ మేనేజర్ విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

వచ్చే ఎన్నికల్లో తెలు గుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రజలుతో డ్పాటు అందించాలని టిడిపి కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మోచంపేట శివాలయం నుంచి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు, లోకేష్ నాయకత్వంలో పార్టీని అధికారంలోనికి తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నబి కోట శ్రీని వాసులు, మామిళ్ల శివ, జయరామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, పిచ్చయ్య, మురళి, వెంకటేష్, ఈశ్వరయ్య, జింక శీను, విజ యలక్ష్మి, శ్రీదేవి, మీనాక్షి, స్వర్ణ, మల్లీశ్వరి, గౌస్ పీర్, ఇలియాస్, ఇమ్రాన్, వీరభద్రయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నవరత్నాల అమలులో విఫలం..** వైసిపి ప్రభుత్వం నవరత్నాల అమలులో విఫలమైందని కడప నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాధవి పేర్కొన్నారు. నగరంలోని 26వ డివిజన్ మాసాపేటలో టిడిపి, జనసేన నాయకులు కలిసి శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగులకు 3000 నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. పేదల ఆర్థిక ఎదుగుదల చేకూరుస్తామన్నారు. కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, శివ, మౌనిక, కొమ్మలపాటి సుబ్బరాయుడు, స్థానిక మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మలబార్' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా పేర్కొన్నారు. శనివారం నగరంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో 73 మంది విద్యార్థినులకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యం స్కాలర్‌షిప్పులు పంపిణీ చేసింది. ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ సిఎం విద్యార్థినులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌జెడి రవికుమార్, డివిఇఒ శ్రీనివాసుల రెడ్డి, అల్ హబీబా డిగ్రీ కళాశాల చైర్మన్ లయన్ పటాన్ అక్బర్ ఖాన్, కళాశాల ప్రిన్సిపాపల్ సూర్య రావు మలబార్ గోల్డ్, డైమండ్స్ కడప జోనల్ హెడ్ నిఖిల్ చంద్రన్, స్టోర్ హెడ్ లెసన్ సత్యన్, మార్కెటింగ్ మేనేజర్ ఇషాక్ బాషా , కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, అజ్మతుల్లా కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కును అందజేస్తున్న డిప్యూటీ సిఎం

సుప్రీం కోర్టు తీర్పుతో సమానం

- శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్

ప్రజాశక్తి - కడప

శాశ్వత లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు సుప్రీం కోర్టు తీర్పుతో సమానమని పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మరియాపురం సెయింట్ జోసఫ్ జూనియర్ కళాశాల ఆడిటోరియం మీటింగ్ హాల్‌లో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని, ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికీ ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని చెప్పారు. పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందిస్తారన్నారు. కార్యక్రమంలో మరియాపురం సెయింట్ జోసఫ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీనివాస మూర్తి , కరెస్పాండంట్ ఫాథర్ ఎల్. ఆరోగ్య స్వామి, లెక్చరర్లు, స్టాఫ్, స్టూడెంట్స్, పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్స్ ఎం. వి. సుబ్బా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విజయగర్జన

ప్రజాదృష్టి

ఎట్టకేలకు అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సత్ఫలితానిచ్చింది. సుమారు 42 రోజులపాటు 11 డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ పట్టువిడవని సుదీర్ఘ పోరాటం స్పష్టమైన హామీలను రాబట్టుకుంది. సుమారు 10 డిమాండ్ల సాధనకు రోడ్‌మ్యాప్ కుదరడం స్వాగతించాల్సిన అంశం. ప్రభుత్వం సామ, ధాన బేధ, దండో పాయాలను ప్రయోగించినప్పటికీ స్పష్టత లభించే వరకూ పోరాటం సాగించడం ఉద్యమ చరిత్రలో ఉత్కంఠభరితమైన పేజీగా నిలిచిందని చెప్పవచ్చు. మంత్రుల దగ్గర నుంచి పోలీసులను, ఐసిడిఎస్, కలెక్టర్ వంటి ఉన్నతాదికారులను బెదిరింపులను సైతం లెక్క చేయకుండా సాగించిన పోరాటం అనుపమానమని చెప్పవచ్చు. ఎస్మా వంటి క్రూర చట్టాలను ప్రయోగించినప్పటికీ తెగువతో సాగించిన పోరాటం చరిత్రాత్మకమని చెప్పవచ్చు. ఎవరు ఎన్ని బెదిరింపులు చేసినా తలవంచకుండా నాయకత్వంపై ఉంచిన విశ్వాసంతో సాగించిన పోరు అనితర సాధ్యమని చెప్పవచ్చు. ఏదేమైనా కొన్నేళ్లుగా పెండింగ్ బారినపడిన సమస్యల పరిష్కారానికి స్పష్టత లభించడం ఉపశమనం లభించింది. ప్రభుత్వం సైతం తమ అమ్ములపొదిలోని అస్త్రశస్త్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లే పదాతిదళాల తరహాలో పనిచేసే సంక్షేమ సైనికుల పట్ల ఇంతటి నిరంకుశంగా వ్యవహరించడం విస్మయాన్ని కలిగించింది. ప్రభుత్వం ఐదేళ్లుగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ ప్రయోగాన్ని పెద్దఎత్తున ఆచరణలోకి తీసుకెళ్తున్న అంగన్వాడీలు, ఆశాల పట్ల నిర్దయగా వ్యవరించడం క్రూర పరిహాసమే. ప్రకృతి సహజ న్యాయసూత్రాల ప్రకారం కింది స్థాయి ఉద్యో గులకు అందించాల్సిన ప్రయోజనాల విషయంలో పాలకులు నిరంకుశంగా వ్యవహరించడం ఆందోళనకరం. ఇంతటి సుదీర్ఘ పోరాటానికి నాయకత్వం వహించిన సిఐటియు తెగువ అనన్య సామాన్యమని చెప్పవచ్చు. సిఐటియు నాయకత్వం ఆధ్వర్యంలో సాగించిన సుదీర్ఘ పోరాటం గతేడాది యుటిఎఫ్ సాగించిన చలో విజయవాడను మరిపించిందనే చెప్పాలి. భవిష్యత్ ఉద్యమాల నిర్వహణ, ప్రస్తావన సమయాల్లో తాజాగా జయప్రదంగా ముగిసిన అంగన్వాడీల ఉద్యమాన్ని స్మరించకుండా ఉండలేని పోరాటంగా నిలిచిపోనుందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మానవ వికాసానికి మొక్కలు అవసరం

ప్రజాశక్తి - వేంపల్లె

మానవ వికాసానికి మొక్కల పెంపకం ప్రయోజనమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరుకూ యోగానందయ్య అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ మదీనాపురంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన మొక్కలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. మొక్కలను పెంచడం వల్ల వాతావరణంలోని కాలుష్యాన్ని నివారించేందుకు అవకాశం ఉందన్నారు. పెద్దపెద్ద వృక్షాలు ఉంటే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్ర మంలో ఎంపిడిసి రహంతుల్లా ఖాన్, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఒబులరెడ్డి, అధ్యాపకులు బాలకొండ గంగాధర్, లైబ్రేరియన్ మాధవరావు, ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్ తరహా విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి తెలిపారు. నాడు-నేడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ సాంకేతికతతో కూడిన విద్యను అందించేందుకు విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పాఠశాలల బలోపేతానికి పాటు పడాలని ఆయన పిలుపునిచ్చారు. వైసిపి మండల కన్వీనర్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి, సచివాలయం కన్వీనర్ కొత్తపేట గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షర్మిల మాటతీరు సరికాదు

ప్రజాశక్తి - చాపాడు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల మాట తీరు సరికాదని అయ్యవారిపల్లె వైసిపి నాయకులు మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన నావ అన్నారు. అలాంటి పార్టీలో చేరి మాట్లాడుతున్న మాటలు హేయమైనవన్నారు. 2009లో వైఎస్ చనిపోయిన తర్వాత మీ కుటుంబాన్ని కాంగ్రెస్ ఎన్ని కష్టాలపాల్జేసిందో తెలియదా అన్నారు. జగనన్న 16 నెలల జైలు జీవితం, ఆయన కోసం మీరు చేసిన పాదయాత్ర గురించి మర్చిపోయారా అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేకహోదా ఇవ్వకుండా.. ఈరోజు వంచించి కబుర్లు మీ నోటి నుంచి చెప్పిస్తోందన్నారు. తెలంగాణలో లబ్ది పొందాలని రాష్ట్ర విభజన చేసి.. ఏపిలో ప్రస్తుతం పావులు కదుపుతోందన్నారు. కాంగ్రెస్, చంద్రబాబు ఇద్దరు కలిసి మిమ్మల్ని పావుగా చేసి జగనన్నను దెబ్బతీయాలనే కుట్ర జరుగు తోందన్నారు. జగనన్న ఈ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక ఈ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. జగనన్న పేదల పక్షం, చంద్రబాబు పెత్తందార్ల పక్షమన్నారు.

పులివెందుల శిల్పారామంలో ఆడిషన్స్

పులివెందుల రూరల్ : శ్రేష్ట సాధాని పిక్చర్స్ వారి ఆధ్వర్యంలో నిర్మించనున్న ప్రొడక్షన్ నెంబర్ ఎస్ చిత్రానికి నూతన నటీనటులకు అవకాశం కల్పించే ఉద్దేశంతో పులివెందులలోని శిల్పారామంలో శనివారం ఆడిషన్స్ నిర్వహించామని మా ఊరి సినిమా హీరో పులివెందుల మహేష్ తెలిపారు. ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే ఈ సినిమాలో పులివెందుల మహేష్ నటించనున్నారు. రాయలసీమలో ఎంతో ప్రతిభగల నటీనటులు ఉన్నారని, వారికి అవకాశం కల్పించడమే తమ ముఖ్య ఉద్దేశమని సినిమా డైరెక్టర్ చంద్రభాను అన్నారు. ఆడిషన్స్‌లో చుట్టుపక్క జిల్లాల నుండి దాదాపు 200 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్, మహేష్, మెంబెర్స్ రాఘవేంద్ర, పటాన్, శివ పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

వేంపల్లె : రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలోని పార్టీ కార్యా లయంలో ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు-ప్రత్యేకహోదా రాష్ట్రానికి సం జీవని అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సం దర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన బిజెపి చేతిలో కీలుబొమ్మనిపేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సుబ్ర మణ్యం, ధృవకుమార్‌రెడ్డి, రామకృష్ణ, నరసింహారెడ్డి, ఉత్తన్న, అమర్, బాలం సుబ్బరాయుడు, రాజా, మాస్, వినయ్, రవి, బద్రి, రాఘవయ్య పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఎర్రగుంట్ల : స్థానిక 12వ కౌన్సిల్ వార్డులో ఏరువాకమ్మ ఆలయం వద్ద భారతి సిమెంట్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శనివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన వార్డు ఇన్‌ఛార్జి యూసఫ్‌కు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పిటిసి బాలయ్య, కౌన్సిలర్లు జై బున్నిసా, పెన్నా రషీద్, కోకాకోలా గౌస్, నాయకులు కొలిమి ఇస్మాయిల్, గండికోట రషీద్, షర్ఫుద్దీన్, రహంతుల్లా, వక్ఫ్ బోర్డు కరీముల్లా, గౌసుమొద్దీన్, నవాబచ్చా, అమీర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ఖాజీపేట : అప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీపాద శ్రీ వల్లభ అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో పది విద్యార్థులకు ఉచిత ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ పంపిణీ చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రవిబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, త్వరలో జరగ బోవు పదవ తరగతి పరీక్షలకు కష్టపడి చదివి, మంచి మార్కులు సాధిం చాలన్నారు. సమితి అధ్యక్షుడు కొండల భరద్వాజరెడ్డి మాట్లాడుతూ తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో ఉచిత విద్యా, పరీక్షా సామగ్రి అందజేస్తున్నామన్నారు. ప్రొద్దుటూరుకు చెందిన ఎమ్.షణ్ముఖ దక్షిత్, ఎమ్.దక్షిత సహకారంతో అప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, భాస్కర్, పెంచ లయ్య, రెహమాన్, మీకోసం విష్ణువర్ధన్, ఇమ్మడిశెట్టి సతీష్‌బాబు, వేములూరి మాల కొండయ్య పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కలసపాడు : మండలంలోని కలసపాడు పంచాయతీలో రూ. 30 లక్షలతో డ్రెయినేజీ పను లను శనివారం ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు రూ. 5 కోట్ల మేరక అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. కలసపాడులో అన్ని వీధుల్లోని మురుగునీటిని డ్రెయినేజీ ద్వారా సగిలేరులోకి పంపేలా పైపు లైన్ పనులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మహబూబ్‌బీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ అల్లాబకాష్, వైసిపి మండల ఇన్‌ఛార్జి అంక నగురివిరెడ్డి, రాజుపాలెం సర్పంచ్ సుధారామకృష్ణారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి, వైసిపి మండల నాయ కులు నారాయణ, బిసి సెల్ మండల అధ్యక్షులు, తెర్లగొల్ల రవి, కలసపాడు ఎంపిటిఇ కుర్షద్ బేగం, షరీఫ్, ఉపసర్పంచ్ వీరారెడ్డి, కాంట్రాక్టర్ రాంబాబు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

164 గోవా మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - వేంపల్లె

గోవా నుండి అక్రమంగా తీసుకొచ్చిన 164 మద్యం బాటిళ్లను స్వాధీ నం చేసుకున్నట్లు సిఐ చాంద్‌బాషా తెలిపారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేముల మండలం కొండ్రెడ్డిపల్లె గ్రామానికి చెందిన మోపురి గంగులయ్య (సింహాద్రి) అనే వ్యక్తి ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో టీ దుకా ణం పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. ఆ ఆదాయం సరిపోకపోవడంతో గోవాలో చీప్ లిక్కర్ మద్యం తక్కువ ధరకు తెచ్చి ఇక్కడ ఎక్కువ డబ్బులకు విక్రయించాలనే ఆలోచనతో గంగులయ్య గోవాకు వెళ్లి మద్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మద్యాన్ని విక్రయిస్తున్నట్లు సమాచారం రావ డంతో ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, పులివెందుల డిఎస్పీ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు సిఐ చాంద్‌బాషా ఆధ్వర్యంలో కడప-పులివెందుల బైపాస్ రోడ్డులోని హనుమాన్ జంక్షన్ వద్ద గంగులయ్యను తనీఖీ చేశారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచా మన్నారు. గోవా మద్యం పట్టుకొనేందుకు సాహసించిన సిబ్బందికి తగు రివార్డ్‌ను అందజేశారు.

రోడ్డు మధ్య గుంతలు.. వాహనాలకు తిప్పలు

రెడ్డినగర్‌లో వాహనదారుల ఇక్కట్లు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పంచాయతీ పరిధిలోని రెడ్డినగర్ ప్రాంత రోడ్డు మధ్యలో గుంతలు ఏర్పడడంతో వాహనాలు ఇరుక్కుంటున్నాయి. వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల కాంట్రాక్టర్లు అండర్ డ్రయినేజీ కోసమని ఎక్కడ పడితే అక్కడ వీధుల్లో రోడ్డు మధ్యలో గుంతలు తీశారు. ఆ గుంతలను పూడ్చకుండా వదిలేశారు. ఈ పరిస్థితుల్లో ఆయా ప్రాంతాల్లో వాహనాలు వెళ్లేందుకు స్థానికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. శనివారం రెడ్డి నగర్ ప్రాంతం గుండా ప్రయివేటు పాఠశాల బస్సు విద్యార్థులను తీసుకెళుతుండగా అండర్ డ్రయినేజీ కోసం తీసిన గుంతలో ఇరుక్కుంది. బస్సు ముందుకు కదలలేని పరిస్థితి. డ్రైవర్ విద్యార్థులను దింపడంతో వారు స్కూల్‌కు నడుచుకుంటూ వెళ్లారు. రెడ్డి నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ కోసం తీసిన గుంతలు సరిగా పూడ్చకపోవడంతో మోటర్ బైకులో వెళ్లే వాహనాదారులు కూడా గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. నిత్యం పాఠశాల వెళ్లే విద్యార్థులు ఈ రోడ్లల్లో నడవాలంటే ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. రోడ్డు మధ్యలో గుంతలు తీసిన కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా పనులు చేయడం ఏంటని ప్రజలు మండిపడుతున్నారు. పనుల పేరుతో గ్రామంలోని అన్ని రోడ్లను కాంట్రాక్టర్లు నాశనం చేశారని ప్రజలు వాపోతున్నారు. దీన్ని అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్డినగర్ నుంచి ప్రతి రోజూ మోటర్ బైకులతోపాటు రెండు పాఠశాలల వాహనాలు తిరుగుతుంటాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను సక్రమంగా పూడ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రెడ్డినగర్ గుంతలో ఇరుక్కున్న పాఠశాల బస్సు

యానాది కాలనీ ఆక్రమణలపై సర్వే చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని చిలమకూరు యానాది కాలనీకి సంబంధించిన భూమిని పలువురు ఆక్రమించారని, భూ సర్వే చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తహశీల్దార్ నాగేశ్వరరావుకు సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం గ్రామంలోని 700-2 సర్వే నంబర్లో 2.50 ఎకరాల భూమిని యానాదులకు కేటాయించిందన్నారు. కాలనీలో దాదాపు 50 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారని తెలిపారు. యానాదుల నివాసానికి కేటాయించిన స్థలాన్ని ఇరువైపులా ఉన్న భూ యజమానులు కొద్దిభాగాన్ని ఆక్రమించారని పేర్కొన్నారు. ప్రభుత్వం యానాదులకు కేటాయించిన భూమిని సర్వే చేయించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే 20 ఏళ్ల క్రితం 22 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశారని, అనంతరం 2013లో 19 ఇళ్లు మంజూరైనప్పటికీ బిల్లులు అందకపోవడంతో బేస్‌మట్టం స్థాయిలో నిలిచిపోయాయని తెలిపారు. పిల్లలకు పెళ్లిళ్లు కావడంతో ఒకే ఇంట్లోనే 3,4 కుటుంబాలు ఉండాల్సి వస్తోందని వివరించారు. వీరికి కూడా పట్టాలు ఇప్పించి, ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని కోరారు. యానాది కాలనీ ఆక్రమణలపై తహసీల్దారును వివరణ కోరగా.. 4,5 రోజుల్లో మండల సర్వేయర్‌తో సర్వే చేయించి వారికి కేటాయించిన స్థలానికి హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు సుభద్ర, వెంకటలక్ష్మి, పెద్ద లక్ష్మమ్మ, గుర్రమ్మ, అల్లూరమ్మ, వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

దొంగ పట్టాలు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

దొంగపట్టాలు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. అమృత్‌నగర్‌లో కనీస వసతులు కల్పించాలని, పేదలకు ఇస్తున్న స్థలాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో భాగంగా శనివారం మూడవ రోజు రిలేదీక్షలు చేపట్టారు. దీక్షలను ఉద్దేశించి సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2008లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్థలాలు ఇచ్చారని, మళ్లీ 2018లో 600 మంది పేదలకు స్థలాలిచ్చారు కానీ అక్కడ కనీస వసతులు కల్పించడంలో అధికారులు, ప్రభుత్వాలు, రాజకీయ నాయ కులు ఘోరంగా విఫలమయ్యారని పేర్కొన్నారు. దొంగ పట్టాలు తయారు చేస్తూ టీంలుగా ఏర్పడి పేదవారిని బెదిరిస్తూ కోట్ల రూపాయలు స్థలాలు అమ్ముకుంటూ గడిస్తున్నారన్నారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. ఈ దొంగల ముఠాపై అధికారులు చూసీచూడనట్లు పట్టించుకోకుండా వదిలేస్తు వారికి సహకరిస్తున్నారన్నారు.

రేపు కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన

సోమవారం ఉదయం కడపలో జరిగే ఆందోళనకు లబ్ధిదా రులందరూ పాల్గొనాలని సిపిఎం నాయకులు సత్యనారాయణ పిలుపు నిచ్చారు. వాహనాలు వెళతాయని తెలిపారు. రిజిస్టర్ ఆఫీస్ వద్దకు చేరుకో వాలన్నారు. తమ పట్టా కాగితం జిరాక్స్ తీసుకుని రావలసిందిగా కోరారు. దీక్షలో రాముడు, మధుసూదన్‌రెడ్డి, బాబు, శారద, రాములమ్మ, రఫీ, ఫాతిమా, హసీనా, లతా, శేఖర్, చెన్నారెడ్డి, భాను స్థలాలు తీసుకున్న లబ్ధిదారులు పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో కూర్చున్న లబ్ధిదారులు, సిపిఎం నాయకులు

టిడిపిలోనే బిసిలకు న్యాయం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

బిసిలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపినే అని, బిసిలకు పుట్టినిల్లు టిడిపి అని ఆ పార్టీ ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం బిసి సామాజికవర్గ ప్రతినిధులతో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా బిసి, నా ఎస్‌సి అంటూ జగన్ మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక మోసగించాడన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే బిసి రక్షణ చట్టం తీసు కొస్తామన్నారు. కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, మాజీ మున్సి పల్ చైర్ పర్సన్ పాణ్యం సావిత్రమ్మ, మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి, బిసి నాయకులు తాటి శ్రీనివాస్ యాదవ్, దస్తగిరయ్యా, సుంకర వేణు గోపాల్, శూలం లక్ష్మీదేవి, శూలం ప్రసాద్ పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : అభివృద్ధి కావాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. శనివారం నగిరిగుట్ట పరిధిలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ, రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివెం దులలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. నాయకులు నల్లారి భాస్కర్‌రెడ్డి, ఆకుల ప్రసాద్, ఆయా మం డలాల ఇన్‌ఛార్జిలు, నాయ కులు పాల్గొన్నారు.

ఖాజీపేట : రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవలసిన అవసరం మనందరిపై ఉందని టిడిపి రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి సిద్ధారం ఖదీరుల్లా పేర్కొన్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపికి పట్టం కట్టాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతో సాధ్యమని ప్రజలకు వివరించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, మైనారిటీ నాయకులు హబీబ్, జలీల్ అహ్మద్, సరిటాల వీరయ్య, కెకె బ్రదర్స్ పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - వేంపల్లె

ఎలక్ట్రీషన్ వంటి చేతి వృత్తిదారుల సంక్షేమానికి టిడిపి కృషి చేస్తుందని ఆ పార్టీ పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా శనివారం స్థానిక మెయిన్ బజార్‌లో ఉన్న కార్యా లయంలో ప్రయివేటు ఎలక్ట్రిషియన్ వర్కర్స్ అసోషియేషన్ ఆధ్వ ర్యంలో జెండా వందనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రవీంద్రనాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనకు సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసం దర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ టిడిపి పాలనలో ఎలక్ట్రీషియన్ వంటి చేతి వృత్తి దారులకు బ్యాంకుల్లో సబ్సిడీ రుణాలు ఇవ్వడంతోపాటు పరికరాలు కూడా పంపిణీ చేసే వారని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే అసోషియేషన్ కార్యాలయం ఏర్పా టుకు ప్రభుత్వ స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ నిధులతో భవనం కూడా నిర్మిస్తామని ఆయన తెలిపారు. ప్రయివేటు ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు మునికుమార్ మాట్లాడారు. అనంతరం బిటెక్ రవిని, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్‌ను అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘ నంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రయివేటు ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ అసో సియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, సహాయ కార్యదర్శి యస్దాని, అల్లాని, మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, ఎస్వీ జయ చంద్రారెడ్డి, తెలంగాణ వలి, జబిబుల్లా, మహమ్మద్, వేమకుమార్, పీరా సాహె బ్, రెడ్డి కిషోర్, నాగ సుబ్బయ్య, అబ్దుల్, బాలకృష్ణారెడ్డి, శేషారెడ్డి, గోగుల మల్లి కార్జున, కత్తులూరు మల్లికార్జున, వెంకట వీర బ్రయపురెడ్డి, దొంతు సుబ్బా రావు, ఎస్వీ రమణ, రామాంజనే యు రెడ్డి(చంటి), పలువురు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో రాజీపడని ఎస్ఐ రోషన్

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఇది నిర్వహణలో రాజీ పడని వ్యక్తిగా ఎస్ఐ రోషన్ విధులు నిర్వహించారని డీఎస్పీ వినోద్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉద్యోగోన్నతిపై వెళుతున్న ఎస్ఐ రోషన్‌ను సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇక్కడికి ఎస్ఐగా కృష్ణయ్యను నియ మించారు. కార్యక్రమంలో పోలీ సులు పాల్గొన్నారు.

సిపిఆర్‌పై ప్రజల్లో అవగాహన : జెవివి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సిపిఆర్‌పై ప్రజల్లో అవగాహన ఉండాలని జనవిజ్ఞాన వేదిక ఆరోగ్య విభాగం కన్వీనర్ డాక్టర్ కాల్వ విజయనాగేంద్ర తెలిపారు. స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా బొజ్జవారిపల్లెలో నిర్వహించిన హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాంలో మనిషి స్పృహ కోల్పోయినప్పుడు ఏమి చేయాలి అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దశరథరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయనాగేంద్ర మాట్లాడుతూ ప్రమాదవశాత్తూ గానీ, అకస్మాత్తుగా గానీ మనిషి ఉన్నట్లుండి స్పృహ కోల్పోయినప్పుడు మనం ఆ మనిషికి సిపిఆర్‌ను ప్రథమ చికిత్సగా చేయడం ద్వారా ఆ వ్యక్తిని కాపాడొచ్చని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ అందరికీ ఆరోగ్యం అనే నినాదపు లక్ష్యం నెరవేరాలంటే ప్రాథమిక ఆరోగ్యంపైన దృష్టి సారించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సిపిఆర్‌పై డెమో, ప్రాక్టికల్ నాలెడ్జ్ ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు పోలంకి శ్రీరాములు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు సింహాద్రిపురం మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

సింహాద్రిపురం మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కృష్ణమూర్తి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. సంబంధిత శాఖ పూర్తి వివరాలతో రావాలని ఆయన సూచించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో

E.P.No. 15/2023
O.S.No. 24/2015

హెచ్.సుబ్రమణ్యం రెడ్డి. ...D.Hr./వాది

Vs

కొండల చెన్నయ్య. ...J.Dr./ప్రతివాది

పై E.P.లో J.Dr.కు పత్రికా ముఖముగా Rule 22 CPC నోటీసు

To,
కొండలచెన్నయ్య, కె.దేవసహాయం, W/as T.E., S.C.Railways, R/at D.No. 3/1469, సియోనుపురం, H/o రాజా రెడ్డి వీధి, కడప నగరం.

అను మీ మీద, D.Hr. తనకు రావలసిన డిక్రీ బాపతు+ రద్దీ, వగైరాలు రాబట్టుకొనుటకుగాను మీ యొక్క జీతము జప్తు కోరుచూ పై 2వ E.P.ని సలిపియున్నారు. సదరు E.P.లో మీ యొక్క హాజరుకు గాను 9-2-2024వ తేదికి వాయిదా వున్నది. కావున సదరు 9-2-2024వ తేదీ ఉ.10.30. ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ రాజశ్రీ పై కోర్టు నందు హాజరై, పై E.P.లో Rule 22 CPC నందు ఏవైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు వున్నయెడల, కోర్టు వారికి తెలుపుకోనంతట,పై E.P.ని మీ పరోక్షముగా తీర్మానించెదరు.

తేది: 27/1/2024

//రాజశ్రీ పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ,
వకీలు, కడప.

వైఎస్ఆర్

'పది' విద్యార్థులకు 6న ప్రతిభ పరీక్ష

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఎస్ఎఫ్ఐ-యుటిఎఫ్ అధ్వర్యంలో ఫిబ్రవరి 6న నిర్వహిస్తున్న ప్రజ్ఞ వికాసం ప్రతిభ పరీక్షను నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఆ మేరకు శనివారం విద్యార్థి, యువజన సంఘాల బాధ్యుడు వినయ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు నవీన్ స్థానిక ఎస్పీ జూనియర్ కళాశాలలో శనివారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ స్కూల్ నుంచి ప్రతి ఒక్క విద్యార్థిని ఇందులో పాలొ నాలని కోరారు. ఈ పోటీ పరీక్షకు రూ.20 ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలని తెలి పారు. అత్యధి కంగా మార్కులు సాధించిన వారికి బహుమతులు ప్రదానం చేస్తా మన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మహమ్మద్, హమీద్, హరిబాబు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రోడ్డుభద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం పులివెందుల ప్రభుత్వ జూనియర్ కాలేజిలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ సురేష్‌రెడ్డి మాట్లా డుతూ వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్స్, సరైన పత్రాలను కలిగి ఉండా లని సూచించారు. బైకు, కారు నడుపు సమయములో తప్పకుండా హెల్మెంట్, సీట్‌బెల్ట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు.

29న ఎపి విద్యుత్ బిసి ఉద్యోగుల రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎపి విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29న కడప నగరంలోని జడ్పీ హాల్‌లో తమ సంఘం 18వ రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షులు పివి మురళీమోహన్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొదటిసారి కడప వేదికగా ఈ మహాసభ జరుగుతున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్‌కృష్ణయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు జికె వీరభద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ నేతృత్వంలో ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో పలువురు విద్యుత్ బిసి సంఘ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మినీ లారీ వర్కర్స్ అసోసియేషన్ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరుకు చెందిన మినీ లారీ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక డిసిఎల్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లా డుతూ లారీ ఓనర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారని డీజల్, పెట్రోల్, టాక్స్, ఇన్సూరెన్స్, స్పేర్‌పార్ట్ వైసిపి ప్రభుత్వంలో విపరీతంగా పెంచి లారీ ఓనర్స్‌ను ఆర్థికంగా దెబ్బ తీయించిందన్నారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారికి తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే తగు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి, సీనియర్ నాయకులు మూర్తి, దాసరి బాబు, జనసేన మల్హోత్రా, దనపాల జగన్, ఎపి రవీంద్ర, బియన్ శ్రీనివాసులు, బిపి సుధ, బిఎన్ శ్రీనివాసులు, కటారి క్రిష్ణ, పాల మాబు, కూసెట్టి పరంధామయ్య, గంగుల వెంకటపతి, క్రిష్ణమూర్తి, అంకాలు గారి రామయ్య, గుండంరాజు సుబ్బయ్య, రవి, అన్నవరం సుధాకర్‌రెడ్డి, బోరెడ్డి వెంకట రమణారెడ్డి, భీమయ్య, కుర్రా రాధ, మారుతి, సుబ్బారెడ్డి, ఖాదర్‌బాషా, రామకృష్ణారెడ్డి, మునెయ్య పాల్గొన్నారు.

దువ్వూరు : రామాపురం గ్రామానికి చెందిన గుర్రం రఘునాథ నాయుడు, కొల్లు రఘునాథ నాయుడు, గుది సురేష్ నాయుడు, కొల్లు సుధాకర్ నాయు డుతోపాటు వారి అనుచర వర్గం దాదాపు 50 కుటుంబాలు శనివారం టిడిపిలో చేరాయి. మోదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, పోట్లదుర్తి సియం సురేష్ నాయుడు సమక్షంలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి మల్హోత్రా, పుట్టా ప్రభాకర్ యాదవ్, కటారి కృష్ణ, బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వేలం పాట దక్కనివ్వని కమిషనర్, ఆర్ఐ

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

మున్సిపల్ వైస్-చైర్మన్ ఆయిల్‌మిల్ ఖాజా వర్గానికి కూరగాయల వేలంపాట దక్కకుండా కమిషనర్ వెంకటరమణ, ఆర్ఐ చరణ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం కూరగాయల మార్కెట్ వేలం పాట నిర్వహించారు. టెండర్ మేరకు సర్కారు పాట రూ.కోటి 28లక్షలతో పాట మొదలైంది. ఈ వేలం పాటలో 6 మంది పాల్గొన్నారు. ఇందులో ఐదు మంది ఎమ్మెల్యే వర్గం కాగా ఒక వ్యక్తి ఆయిల్‌మిల్ ఖాజా వర్గం. ఆయిల్‌మిల్ ఖాజా కూడా ఎమ్మెల్యే వర్గమే. ఈ వేలం పాటలో రూ.కోటి 33లక్షలకు చివరి వేలం పాట పాడారు. నిబంధనల మేరకు చివరి వేలం పాటైన రూ.కోటి 33లక్షలు అని మూడు సార్లు చెప్పి మూడవ సారి కూడా అంచలంచెలుగా పాట ముగించాలి. పాట దారులందరికి వినిపించే విధంగా వెలుతురు సౌండ్ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. కానీ ఇవేమి పాటించలేదని ఖాజా ఆరోపించారు. రెండవసారి అని చెప్పకుండా ఒకటి, మూడవ సారి అని చెప్పి కమిషనర్ వెంకటరమణ, ఆర్ఐ చరణ్ కూడబలుక్కొని పాట ముగించారని ఆరోపించారు. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో అధికారులు పునరాలోచన చేయాలని ఆయిల్‌మిల్ ఖాజా కోరారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE :: KADAPA

I.P.No. 40/2023

పోతుల నారాయణ రెడ్డి, తండ్రి: లేట్ సుబ్బిరెడ్డి వయసు 64 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా. ...పిటీషనరు

Vs

1) పొట్టిపాటి వాసుదేవ రెడ్డి, తండ్రి:సుబ్బిరెడ్డి, 50సం॥లు, జోగిరెడ్డివారిపల్లి గ్రామము, ఎర్రబొమ్మయ్యపల్లి, కుమారకాల్వ పోస్టు, చక్రాయపేట మండలం, కడప జిల్లా.
2) కె. నాగసుబ్బమ్మ, భర్త: శివారెడ్డి, 35 సం॥లు, డోర్ నెం. 37/628, నెహ్రూనగర్, కడప జిల్లా.
3) నాగరాజు, తండ్రి: సైమోన్, 85 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
4) వడ్డారపు నరసింహులు, తండ్రి: ఓబన్న, 45 సం॥లు, ఏరాసుపల్లి గ్రామము, తుమ్మలూరు పోస్టు, పెండ్లిమర్రి - మండలం, కడప జిల్లా.
5) కొండారెడ్డి సరస్వతి, భర్త: లక్ష్మినారాయణ, 35 సం॥లు, బుడ్డాయపల్లి గ్రామము, మాచనూరు పోస్టు, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
6) కల్లూరు రవీంద్రనాథరెడ్డి, తండ్రి: లేట్ రాజారెడ్డి, 30 సం॥లు, వేల్పుల గ్రామము, వేముల మండలం, కడప జిల్లా.
7) మేకల జనార్ధన, తండ్రి: వెంకటరమణ, 35 సం॥లు, ముతరాసుకాలనీ, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
8) గజ్జల సావిత్రమ్మ, భర్త: లేట్ నారాయణ రెడ్డి, 60 సం॥లు, పాలగిరి గ్రామము, వి.యన్. పల్లి మండలం, కడప జిల్లా.
9) దండె గంగిరెడ్డి, తండ్రి: నర్సిరెడ్డి, 70 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
10) నూకబోయిన చిన్న వీరన్న తండ్రి: పెద్ద వీరన్న 70 సం॥లు, ఉలవలపల్లి గ్రామము, కొండూరు పోస్టు, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
11) నూకనబోయిన ఓబన్న ఉరఫ్ బావికాడ ఓబన్న తండ్రి: లేట్ పెద్ద వీరన్న 50 సం॥లు, ఉలవలపల్లి గ్రామము, కొండూరు పోస్టు, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
12) చీమలపెంట విన్సెంట్, 45 సం॥లు, ఉలవలపల్లి గ్రామము, కొండూరు పోస్టు, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
13) కుడుమల వెంకటరెడ్డి, తండ్రి: వెంకటరమణారెడ్డి, 40 సం॥లు, ఉలవలపల్లి గ్రామము, కొండూరు పోస్టు, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
14) నీలం కొండయ్య, తండ్రి: సిద్దయ్య, 60 సం॥లు, నందిమండలం గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
15) మోపూరు రామాంజనేయరెడ్డి, తండ్రి: లేట్ తిరుపాల్ రెడ్డి, 50 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
16) సందారి లక్ష్మిదేవి, భర్త: లేట్ శివరామ్, 40 సం॥లు, ఉలవలపల్లి గ్రామము, కొండూరు పోస్టు, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
17) గంజికుంట తులశమ్మ, భర్త రామిరెడ్డి 40 సం॥లు,కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
18) పోతుల లక్ష్మిదేవి, భర్త: లేట్ ఈశ్వర రెడ్డి 45 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
19) మోపూరివీరయ్యగారి లక్ష్మినారాయణరెడ్డి, తండ్రి: లేట్ లక్ష్మిరెడ్డి 60 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
20) షేక్ మాచాను, తండ్రి: కమాల్‌సాబ్, 45 సం॥లు, కొండూరు (గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
21) పట్టి నారాయణ, తండ్రి: లేట్ గంగన్న 65 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
22) వల్లూరు నరసయ్య గారి అర్జున్, తండ్రి: వెంకటనారాయణ రెడ్డి 45 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
23) వల్లూరు నరసయ్యగారి భాస్కర్ రెడ్డి తండ్రి: చిన్న వెంకటసుబ్బారెడ్డి, 70 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
24) నామా భద్రయ్య, తండ్రి: లేట్ గుర్రయ్య, 60 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
25) వల్లూరు నరసయ్యగారి ఓబుల్ రెడ్డి తండ్రి: లేట్ నరసింహారెడ్డి 45 సం॥లు, కొండూరు గ్రామము, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.
26) సుందారి వెంకట శివుడు, తండ్రి: వెంకటన్న 60 సం॥లు, ఉలవలపల్లి గ్రామము, కొండూరు పోస్టు, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.

...రెస్పాండెంట్లు

ప్రకటన

యిందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై దివాలా పిటీషనులో కనబరిచిన పిటీషనరు, రెస్పాండెంట్లు అయిన మీకు చెల్లించవలసిన అప్పులు తీర్చుటకు పై పిటీషనరుకు ఆర్థిక స్తోమత లేదనియు, తనను దివాలా కోరుగా తీర్మాణించమని శ్రీ కోర్టువారిని ఆశ్రయించి పిటీషను దాఖలు చేసినందున శ్రీకోర్టువారు పై ఐ.పి. కేసును 02.02.2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. పై ఐ.పి. విషయమై రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైనా అభ్యంతరములు వున్నయెడల 02.02.2024వ తేదీ ఉదయం 10:80 ని॥లకు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా కానీ పై కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెలుపకొనవలిసినది. అట్లుకాని యెడల మీ పరోక్షమున కేసు తీర్మాణించబడును.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

జి. నాగేశ్వర రావు
పిటీషనరు తరపు న్యాయవాది, కడప.